చంద్రబాబు బినామీల కోసమే ప్రైవేటీకరణ

- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పేరుతో రూ.కోట్లు దండుకునే కుట్ర
- వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ ధ్వజం


కోటి సంతకాల సేకరణలో పార్టీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్, పార్టీ నేతలు


పీసీపల్లి: సంతకాలు సేకరిస్తున్న దద్దాల, నేతలు

కనిగిరిరూరల్:

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో కూటమి నేతలు భారీ కుంభకోణానికి తెరలేపారని, చంద్రబాబు తన బినామీల కోసమే పీపీపీ విధానాన్ని తెరపైకి తీసుకు వచ్చాడని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ ధ్వజమెత్తారు. స్థానిక 7వ వార్డు కోత్తూరులో ఆదివారం కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వైద్య ఆరోగ్య రంగానికి పెద్దపీట వేశారని, అనేక ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని గుర్తు చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేశారన్నారు. కూటమి ప్రభుత్వ ఏర్పడి నాటి నుంచి మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసి తన బినామీలకు కట్టబెట్టేందుకు పన్నాగం పన్నారని తీవ్రంగా మండిపడ్డారు. పేదలకు వైద్య విద్యను దూరం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఘాటుగా విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకునేంత వరకు వైఎస్సార్‌సీపీ ప్రజా ఉద్యమాలను నిరంతరం సాగిస్తోందని తెలిపారు. అనంతరం సంతకాల సేకరణ చేపట్టారు. మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, స్థానిక కౌన్సిలర్ తమ్మినేని సుజాతరెడ్డి, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, ఆర్ మాణిక్యరావు, పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ కార్యదర్శులు అచ్చాల శ్రీనివాసులరెడ్డి, కన్నెటి సుబ్బారెడ్డి, యాళ్ల కృష్ణారెడ్డి, అచ్చాల నరసారెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, గాండ్లపర్తి ఆదినారణరెడ్డి, డాక్టర్ ఎస్కే రసూల్, ముల్లంగి శ్రీహరిరెడ్డి, పల్నాటి భాస్కర్‌రెడ్డి, ఆయిమల్ల నాగమణి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, పులి శ్రీనివాసులరెడ్డి, తమ్మినేని రమణారెడ్డి, చింతంశ్రీనువాసులు, కోడూరి పెద్దిరెడ్డి, భూమిరెడ్డి రామచంద్రారెడ్డి, ఏకుల వెంకట సుబ్బారెడ్డి, ఏకుల రుద్రారెడ్డి, సిగా కృష్ణారావు, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, పలుకూరి భాస్కర్, పొంద్రి కొండారెడ్డి, లైలా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: పేదలకు వైద్యం, విద్య దూరం చేసేందుకే కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు పూనుకుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి అన్నారు. మండలంలోని నారాయిపల్లి, వెంకట్రాయునిపల్లి, ఉమ్మనపల్లి, నందనవనం పంచాయతీల్లో కన్వీనర్ ఎస్ మధుసూదన్‌రెడ్డి, కుమ్మరి వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతంలో ఎన్నడూ లేని విధంగా 17 కాలేజీలను మంజూరు చేసి పనులు ప్రారంభిస్తే వాటిని పూర్తి చేయడం చేతగాక పీపీపీ విధానం అంటూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఐటీ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్, చిట్యాల వెలుగొండా రెడ్డి ట్రస్టు చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను ప్రతి ఒక్కరూ తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. అనంతరం ఎస్సీ కాలనీలో కొండెపోగు కోటేశ్వరరావుకు రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్ణారెడ్డి, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, జిల్లా రైతు సంఘ ప్రధాన కార్యదర్శి శ్యామల సాంబరెడ్డి, కొదమల బెంజి, రుద్రపాటి శోభ సాల్మన్ రాజులు, ఎంపీటీసీలు సూరిశెట్టి నారాయణస్వామి, తానిగుండాల తిరుపతరెడ్డి బీసీసెల్ మండల అధ్యక్షులు మద్దితిరుపతయ్య, కేతిబోయి వెంకటకాశయ్య, బూతపాటి వెలుగొండయ్య తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లి: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దుర్మార్గమని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ ధ్వజమెత్తారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ మండల పరిధిలోని పిల్లివారిపల్లి, గుంటుపల్లి గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన రచ్చబండలో ఆయన మాట్లాడుతూ ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులకు వైద్యం, విద్య అందనంత దూరంలో ఉంటాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మీకాంతం ఓకే రెడ్డి, భూమిరెడ్డి కొండారెడ్డి, మేకల మాల్యాద్రి, శీలం సుదర్శనం, ఉండాలి వెంగల్‌రెడ్డి, పరిమి వెంకటరావు, కొండయ్య, చిరిపిరెడ్డి సరస్వతి, ఆదినారాయణరెడ్డి, కటికల వెంకటరత్నం, మూలే రాజశేఖర్ రెడ్డి, పిచ్చిరెడ్డి, దివ్య, అంకబాబు, తోడేటి నాగేశ్వరరావు, సూరా మాల్యాద్రి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పామూరు: మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ ప్రజాభిప్రాయ సేకరణతో భాగంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణను ఉపసంహరించుకుని ప్రభుత్వమే వైద్యకళాశాలలను పూర్తిచేయాలని లేకపోతే ప్రజాక్షేత్రంలో దోషులుగా మిగిలిపోతారన్నారు. పార్టీ టీచర్స్ విభాగం జిల్లా అధ్యక్షుడు కల్లూరి రామిరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ షేక్.బజాజ్‌బుజ్జి, గ్రీవెన్స్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి గట్లా విజయభాస్కర్‌రెడ్డి, మైనారిటీసెల్ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్.గయాజ్, ఎస్సీసెల్ తాతపూడి రాము, తుపాకుల ఆంజనేయరెడ్డి, పిడికిటి వెంకట నారాయణ, మిరియం రామారావు, తావ్వా సాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

కనిగిరిరూరల్: మెడికల్ కాలేజీల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాన్ని ఉధృతంగా చేద్దామని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి అన్నారు. మండలంలోని చాకిరాలలో కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు మడతల కస్తూరిరెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పేద వర్గాలకు వైద్య విద్యను దూరం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. చంద్రబాబు కుయుక్తులను తిప్పి కొట్టేందుకు, ప్రవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్ సీపీ ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నట్లు తెలిపారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు దంతులూరి వెంకటయ్య, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, మార్తాల వెంకటేశ్వర్‌రెడ్డి, పోలక సిద్దారెడ్డి, బత్తుల మాలీ యాదవ్, ముల్లంగి శ్రీహరిరెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, సంగటి మహేంద్రారెడ్డి, సర్పంచ్‌లు, నేతలు పాల్గొన్నారు.


నారాయిపల్లిలో కోటి సంతకాలు చేయిస్తున్న నేతలు


ఆర్థికసాయం అందజేస్తున్న చిట్యాల విజయ్‌భాస్కర్‌రెడ్డి


సంతకాల సేకరణను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, నేతలు


పామూరు: కోటిసంతకాల సేకరణ ప్రతులను ప్రదర్శిస్తున్న నేతలు

పొన్నలూరులో ఓ మోస్తరు వర్షం


ఉప్పలదిన్నె వెళ్లే మార్గంలో రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షం నీరు


కల్లూరివారిపాలెం వద్ద ట్రాక్టర్ సహాయంతో పాలేరు దాటుతున్న ప్రజలు

పొన్నలూరు: మండలంలోని పలు గ్రామాల్లో గత మూడు రోజులతో పాటు ఆదివారం ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో పొలాలు, వాగుల్లోకి వర్షం నీరు చేరింది. ప్రధానంగా పొన్నలూరు, ముత్తరాసుపాలెం, వెల్లటూరు, ముప్పాళ్ల, చెరుకూరు, కె అగ్రహారం, ఉప్పలదిన్నె, రావులకొల్లు, కల్లూరివారిపాలెంతో పాటు పలు గ్రామాల్లో ఓ మోస్తరు వర్షం పడింది. దీంతో కె అగ్రహారం, కల్లూరివారిపాలెం మధ్యలోని పాలేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ క్రమంలో ప్రజలు ట్రాక్టర్ల సహాయంతో రాకపోకలు కొనసాగిస్తున్నారు. అలాగే ఉప్పలదిన్నె గ్రామానికి వెళ్లు మార్గంలో అక్కడక్కడ రోడ్డుపై వర్షం నీరు ప్రవహిస్తోంది. ప్రస్తుతం ఈ వర్షం మెట్ట పైర్లు సాగుతో పాటు ఇటీవల సాగు చేసిన జామాయిల్ పంటకు బాగా ఉపయోగపడుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పొగాకు నారుమళ్లకు నష్టం చేకూరుతుందని రైతులు అంటున్నారు. పొన్నలూరు మండలంలో గత మూడు రోజులుగా 3.4 మి.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దారుణం

వలేటివారిపాలెం: కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేయడం దారుణం అని వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వ్యతిరేకంగా రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం వలేటివారిపాలెంలో ఆ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్‌యాదవ్ ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల జరిగే నష్టాలను ప్రజలకు వివరిస్తూ సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో శివరామిరెడ్డి, పంచాయతీరాజ్ అధ్యక్షుడు గుత్తా గోపి, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షుడు కట్టా హనుమంతరావు, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఇరుపని అంజయ్య, జిల్లా వలంటర్ భాగం అధ్యక్షుడు పొట్లేళ్ల అంజయ్య, చింతలపూడి రవీంద్ర ఎంపీటీసీ, జిల్లా బూత్ కమిటీ కార్యవర్గం సభ్యుడు దామా రమేష్, గొడ పేరు కొండయ్య, జడ ముత్తయ్య, మన్నేపల్లి నరేష్, కొంక మాధవరావు, పేయ్యాల ఆంజనేయులు, గాలం నాగేశ్వరరావు, పొట్లేళ్ల బుజ్జి, వట్టికాళ్ల మాధవ, సన్నెబోయిన శ్రీను, మార్తాల ఓబుల్ రెడ్డి, గొడ పేరు దాస్, గొడ పేరు రమేష్, గొడ పేరు యాకోబు, చెరుకూరి నరసమ్మ, పాడిబండ్ల యేసు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల నియామకం

కనిగిరిరూరల్: వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ వివిధ అనుబంధ విభాగాల కమిటీలను నియమించారు. జిల్లా కమిటీలో కనిగిరి నియోజకవర్గంలోని పలువురు నాయకులకు వివిధ కమిటీల్లో నియమించారు. పార్టీ యూత్ విభాగంల ప్రధాన కార్యదిర్శగా మూలే గోపాల్‌రెడ్డి, కార్యదర్శిగా ఇర్రి కిష్టారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా గోనుగుంట్ల వెంకటేశ్వర్లు, బక్కా భాగ్యరాజ్‌ను నియమించారు. మైనార్టీ విభాగంలో ఉపాధ్యక్షుడిగా ఎస్కే జిలానీ, కార్యదర్శిగా ఎస్కే ఖాజా నాయబ్ రసూల్, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎస్కే మౌలాలి, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా పాలు వరలక్ష్మీ, ప్రధాన కార్యదర్శిగా నెలకుర్తి మహేశ్వరి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా కాకు కృష్ణకుమారి, రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా శ్యామల సాంబి శేఖర్‌రెడ్డి, కార్యదర్శిగా మండాది కృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా తానిగుండాల తిరుపతిరెడ్డి, తాళ్ల నాగేశ్వరరెడ్డి, బీసీ విభాగం కార్యదర్శిగా కాసుల పెద గురవయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పిన్నిక రత్తయ్య, మట్టి వెంకట భాస్కర్,అంగన్‌వాడీ విభాగం కార్యదర్శిగా రాచూటీ పుష్పా, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మీనిగ రాధ, ఎస్కే చెరువుకట్ట షకీలా, ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శిగా పోతల రమేష్, కార్యదర్శిగా ఆంధ్ర వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా గూడూరి కిరణ్, కత్తి అశోక్, ఎస్టీ విభాగం జిల్లా కార్యదర్శిగా ఇండ్లా రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా రాపూరి మురళీ వెంకటేష్, పాలకీర్తి వెంకటేష్‌లను నియమింఛారు. విద్యార్థివిభాగం జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎస్కే గౌస్, కార్యదర్శిగా నాగిరెడ్డి మహేంద్రారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కొలా రవీంద్రబాబు, బోయళ్ల నాగార్జునరెడ్డి, బూత్ కమిటీ విభాగంలో ప్రధాన కార్యదర్శిగా చీమల బ్రహ్మారెడ్డి, కార్యదర్శిగా రామన భాస్కర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మూలే శ్రీనివాసుల రెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శిగా గూడూరి బంగారయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మన్నెపల్లి గుంటయ్య, సూరేపోగు మాల్యాద్రి, దివ్యాంగుల విభాగం కమిటీలో ప్రధాన కార్యదర్శిగా దోసపాటి నరసయ్య, కార్యదర్శిగా సోమిరెడ్డి సుభాష్‌రెడ్డి, వేమవరపు కిషోర్, పేరూరి వెంకటేశ్వర్లు, వైద్య విభాగంలో ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ షాహుల్ హమీద్, కార్యదర్శిఘా యంబది ప్రశాంత్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా యంబది జయరావు, కుంకుమ వంశీకృష్ణ, ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగంలోజిల్లా ప్రధాన కార్యదర్శిగా జోన్నల గడ్డ గోవిందయ్య, కార్యదర్శిగా వెన్నా తిరుపతిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా దండు జయరామిరెడ్డి పార్టీ గ్రీవెన్స్ సెల్ కమిటీలో.. జిల్లా కమిటీలో ప్రధాన కార్యదర్శిగా పోతు రమణారెడ్డి, కార్యదర్శిగా బొమ్ము అంజిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా లోకిరెడ్డి అంకిరెడ్డి, వెదచర్ల సతీష్‌రెడ్డి, జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా మార్తాల వెంకట శివ కుమార్‌రెడ్డి, కార్యదర్శిగా లెక్కల మణికంఠరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా గుంటూరి మల్లికార్జున చౌదరి, అరవ వెంకటేశ్వర్లులను నియమించారు. లీగల్ సెల్‌లో ఉపాధ్యక్షుడిగా అన్నపురెడ్డి బాలిరెడ్డి, కార్యదర్శిగా బలసాని మోహన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మద్దిబోయిన దివ్య, ఎస్కే నాయబ్ రసూల్, మున్సిపల్ విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎస్కే ఖాశింవలి, కార్యదర్శిగా ముప్పాళ్ల పాటి షంషీర్ బాషా, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా తమ్మినేని ఉమా శంకర్‌రెడ్డి, పలుకూరి భాస్కర్, పంచాయతీరాజ్ కమిటీలో జిల్లా అధ్యక్షునిగా బైరెడ్డి తిరుపతిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా గుదే నాగేశ్వరరావు, పచ్చవ వెంకట సుబ్బయ్య, ప్రచార విభాగంలో ప్రధాన కార్యదర్శిగా ఇండ్లా బాలయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జోన్నకుంట్ల వెంకట్, మితికెల బాలకృష్ణ, ఆర్టీఐ వింగ్‌లో కార్యదర్శిగా పందిటి వెంగళరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా తవ్వా విద్యా సాగర్‌రెడ్డి, ముక్కువేణుగోపాల్‌రెడ్డి, సోషల్ మీడియా విభాగంలో కార్యదర్శిగా చక్కా రామకృష్ణా, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పాలూరి కోటిరెడ్డి, సూరేబోయిన గురు ప్రసాద్, వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శిగా దరిశి సుబ్రహ్మణ్యం, కార్యదర్శిగా కొతూరి రవి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా రాచర్ల నరేష్, దరిశి ఫణికుమార్, వలంటీర్స్ విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎస్కే రహీం బాషా, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బొడే కొండారెడ్డి, చల్లా నారాయణ, జిల్లా వీవర్స్ కమిటీ కార్యదర్శిగా పూజల వీరాంజనేయులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పోలిశెట్టి రాజా, చందు బ్రహ్మయ్య, వైఎస్సార్ టీయూసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నడికట్టు వెంకటరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా పాలు మోహన్, నాలిపొగు చిన కొండయ్యలను నియమించారు.

ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు


దద్దాల నారాయణ యాదవ్

కనిగిరిరూరల్: నియోజకవర్గ ప్రజలకు వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం, దుష్ట శక్తులపై దైవ శక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు. దీపావళి సందర్భంగా బాణసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు దద్దాల ఆర్థికసాయం


బాబూరావుకు ఆర్థికసాయం నగదు అందజేస్తున్న దద్దాల

పామూరు: మండలంలోని వగ్గంపల్లె గ్రామానికి చెందిన తాతపూడి బాబూరావు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈసందర్భంగా ఆదివారం బాధితునికి వైఎస్సార్‌సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ ఆర్థికసాయం నగదును అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైస్ ఎంపీపీ ఏసురత్నం, పార్టీ టీచర్స్ విభాగం జిల్లా అధ్యక్షుడు కే.రామిరెడ్డి, ఎంపీటీసీ రెక్కల అనిత, గట్లా విజయభాస్కర్‌రెడ్డి పలువురు ఉన్నారు.

ప్రవర్తనలో మార్పు రాకుంటే చర్యలు

హనుమంతునిపాడు: దొంగతనాలు, చెడు అలవాట్లు, గ్రామాల్లో అలజడులు సృష్టించడం వంటి చెడు అలవాట్లు మానుకోకుంటే చర్యలు తప్పవని ఎస్సై కె.మాధవరావు హెచ్చరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం సాయంత్రం రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి మీపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

భక్తిశ్రద్ధలతో అభిషేకం, గోపూజ


మహానైవేద్యంతో ఆలయ ప్రదక్షిణ చేస్తున్న అర్చకులు, భక్తులు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఆదివారం స్వామికి అభిషేకం అనంతరం గోపూజ కార్యక్రమం అర్చకుల వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు మంకాల శివప్రసాద్‌శర్మ పంచామృతాలతో స్వామి ఉత్సవమూర్తికి అభిషేకం చేశారు. మహానైవేద్యంతో ఆలయ ప్రదక్షిణగావించి స్వామి వారికి సమర్పించారు. ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మనేని చిన్న ఆదినారాయణ, మాజీ చైర్మన్ పాములపాటి మాధవప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు


పామూరులో బాణసంచా దుకాణ నిర్వాహకులకు సూచనలిస్తున్న తహసీల్దార్, ఎస్సై

కొండపి: బాణసంచా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని సీఐ సోమశేఖర్ హెచ్చరించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలను ఆదివారం మధ్యాహ్నం ఆయన ఎస్సై ప్రేమ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఎవరైనా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమాదాలకు కారణమయ్యే వస్తువులను దూరంగా ఉంచాలని సూచించారు.దుకాణదారులు అన్ని ఏర్పాట్లను జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు. ఏఎస్ఐ అంకారావు కానిస్టేబుళ్లరవి, అనిల్, శేఖర్ పాల్గొన్నారు.

పామూరు: ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా బాణసంచా దుకాణాలను నిర్వహించాలని తహసీల్దార్ రామచంద్రుని వాసుదేవరావు, సీఐ ఎం భీమానాయక్ అన్నారు. స్థానిక ఆర్‌అండ్‌బీ ప్రాంగణంలో తాత్కాలికంగా ఏర్పాటుచేసిన బాణసంచా దుకాణాలను ఆదివారం వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పామూరులో 8 స్టాల్స్‌లో బాణసంచా అమ్మకాలకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. ఎవరైనా అనుమతులు లేకుండా బాణసంచా దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దుకాణా లవద్ద ఇసుక, నీరు మొదలైనవాటిని అందుబాటులో ఉంచుకోవాలని పోలీస్, ఫైర్, అంబులెన్స్ నంబర్లతో కూడిన బోర్డ్‌లను ఏర్పాటుచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై టి.కిషోర్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.


కొండపిలో బాణసంచా దుకాణాలు తనిఖీ చేస్తున్న సీఐ, ఎస్సై

ఆరుగురు పేకాటరాయుళ్లు అరెస్టు

కొండపి: మండలంలోని ముక్కోడిపాలెంలో పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి ఆరుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. ఎస్సై బి.ప్రేమ్‌కుమార్ వివరాల ప్రకారం...పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో దాడి చేసి వారి వద్ద రూ.7,410 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. పేకాట కోడిపందాలు నిర్వహించే వారిపై నాన్ బెయిల్ బుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దాడుల్లో కానిస్టేబుళ్లు అనిల్, అంజి పాల్గొన్నారు.

బాస్కెట్ బాల్ జట్ల ఎంపిక

కందుకూరు రూరల్: ఉమ్మడి ప్రకాశం జిల్లా మహిళ, పురుషుల బాస్కెట్ బాల్ జట్ల ఎంపికలు ఆదివారం కందుకూరులోని టీఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించారు. ఈ ఎంపికలకు జిల్లా నలుమూలల నుంచి సుమారు 40 మంది పురుషులు, 30 మంది మహిళలు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ కనబరిచిన 12 మంది పురుషులు, 12 మంది మహిళలను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఈ జట్లు విశాఖపట్నంలో నవంబర్ 7 నుంచి 10వ తేదీ వరకు జరిగే 11వ సీనియర్ రాష్ట్ర చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వలేటి రవీంద్ర, సెక్రటరీ తొట్టెంపూడి సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి విజయం సాధించాలన్నారు. క్రీడా కోటాలో ఉద్యోగాలు కూడా సాధించాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ మెంబర్ సయ్యద్ జిలాని బాషా, పీడీ యు.సుబ్రహ్మణ్య, పీడీ పోతురాజు, రమ్య తదితరులు పాల్గొన్నారు.